మాజీ సర్పంచ్ హనుమంతును పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

కార్యకర్తలకు అండగా ఉంటా..

- మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్, అక్టోబర్ 21 : బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎలాంటి హానీ కలుగకుండా వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మక్తల్ మండలంలోని పంచలింగాల మాజీ సర్పంచ్ హనుమంతు ఆరోగ్యం బాగాలేదని తెలుసుకున్న ఆయన సోమవారం గ్రామానికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట మారు తొండ్, ఆశిరెడ్డి, చిన్న హనుమంతు, జుట్ల శంకర్, గొల్ల సిద్ధప్ప, ఆంజ నేయులుగౌడ్, కృష్ణయ్య, ఆశప్ప, విష్ణువర్ధన్ డ్డి, వీరా డ్డి, ఈశ్వర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

రాజస్థాన్ వ్యాపారాలను కట్టడి చేయాలి

మక్తల్, అక్టోబర్ 21 : మక్తల్ ప్రాంతంలోని స్థానిక వ్యాపార సంస్థల వారి పొట్ట కొడుతున్న రాజ స్థాన్ వ్యాపారులను కట్టడి చేయాలని మక్తల్ మర్చంట్ అసోసియేషన్ నాయకుడు ముత్యాలు కోరారు. ఈ మేరకు సోమవారం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డితోపాటు వివిధ పార్టీల నాయకులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మక్తల్ వ్యాపార సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

పీయూ వీసీకి అభినందనల వెల్లువ

వీసీకి జ్ఞాపిక అందజేస్తున్న బోధనేతర ఉద్యోగుల సంఘం నాయకులు

మహ బూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 21 : పాలమూరు యూనివర్సిటీ వీసీగా జీఎన్ శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు. బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థి సంఘాలు, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలు అభినందించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ పాలమూరు యూనివర్సిటీ వీసీగా బాధ్యతలు చేపట్టడం గర్వకారణమని ఈ అవకాశం కల్పించిన సీఎం రేవం త్‌రెడ్డి, జిల్లా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు. పీయూలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి లా అండ్ ఇంజినీరింగ్ కళాశాల తరగతులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 1995 నుంచి 2003 వరకు ఓయూలో సహాయ ఆచార్యునిగా పనిచేశానని అనంతరం జేఎన్ టీయూలో వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవంతో యూనివర్సిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఇందుకు బోధన, బోధనేతర సిబ్బంది అధ్యాపకులు, విద్యార్థులు మీడియా అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్, ఓఎస్డీ టూ వీసీ మధుసూదన్‌రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి రాజ్‌కుమార్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు విజయలక్ష్మి, శాంతి ప్రియా, ఎన్ఎ స్ఎస్ కోఆర్డినేటర్ ప్రవీణ, పీయూ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర కిరణ్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ నూర్జహాన్, గద్వాల, కొల్లా పూల్, వనపర్తి పీజీ సెంటర్ల ప్రిన్సిపాల్స్ మార్కుఫొలోనియస్, వెంక టొడ్డి, భగవంతు డ్డి, జేడీ అంకం భాస్కర్, ప్రొఫెసర్ జైపాల్ డ్డి వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి

- కలెక్టర్ విజయేందిరబోయి
- ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి
- నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

మహబూబ్‌నగర్‌లో ప్రజావాణి ద్వారా ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూ బ్‌నగర్ విద్యావిభాగం/మహ బూబ్‌నగర్, అక్టోబర్ 21 : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు కలెక్టర్ విజ యేందిరబోయి తెలిపారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార దినం సందర్భంగా నిర్వహించిన ప్రజావా ణిలో ప్రజల నుంచి దరఖా స్తులు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 80 వినతులు అందాయి. అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పెండిం గ్‌లో లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, డీఆర్వో కేవీవీ.రవికుమార్, ఆర్డీవో నవీన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు కొయిల్‌కొండ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిని కలెక్టర్ తనిఖీ చేశారు. ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాని తాసీల్దార్ రాజాగణేశ్‌ను ఆదేశించారు.

ఆయిల్‌పాం పంట సాగుకు ప్రోత్సాహం

జిల్లాలో ఆయిల్‌పాం పంట సాగుకు రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ విజ యేందిర బోయి అధికారులను ఆదేశించారు. ఉద్యానశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లా డారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 2500 ఎకరాల్లో అయిల్ పాం తోటల పెంపకం లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 662ఎకరాలకు పరిపాలన అనుమతులు మంజూరు కాగా 313 ఎకరాల్లో తోటలు నాటారని తెలిపారు. సమా వేశంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్, ఆయిల్ పాం కంపెనీ డిప్యూటీ మేనేజర్ మల్లే శ్వర్‌రావు పాల్గొన్నారు.

ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

నారాయ ణపేట టౌన్, అక్టోబర్ 21: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వ హించిన ప్రజావా ణిలో 38 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆర్జీదారులు తమ సమస్యలు కలెక్టర్‌కు విన్నవిస్తూ వినతులు సమర్పించారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్ప టికప్పుడు పరి శీన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశో క్‌కుమార్, ఆర్డీవో మధుమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

కుక్కలను తరలించండి

హన్వాడ, అక్టోబర్ 21 : గ్రామాల్లో వీధికుక్కల బెడద ఎక్కువగా ఉందని, చిన్నపిల్లలపై దాడులకు పాల్పడుతున్నాయని వెంటనే కుక్కలను తరలించేందుకు చర్యలు తీసుకోవాలని హన్వాడకు చెందిన పలువురు అధికారులను వినతిపత్రం అందజేశారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావా ణిలో హన్వాడకు చెందిన రైతులు ట్రాన్స్‌ఫార్మర్ వైర్లు తొల గించాలని, తిరుమల గి, టంకర గ్రామాల్లో ఇండ్లస్థలాలు, దళితులకు శ్మశాన వాటికకు స్థలం ఏర్పాటు చేయాలని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ కిష్టానాయక్‌తోపాటు వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే..

భూత్పూర్, అక్టోబర్ 21 : గ్రామాల్లో నెల కొన్న సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం మండల కేంద్రాల్లో ప్రజావాణిని నిర్వహిస్తున్నదని ఎంపీడీవో ప్రభాకరాచారి తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వ హించిన ప్రజావాణిలో ప్రజలు పలు సమస్యలపై ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో నయాబ్ తాసీల్దార్ గీత, ఎంఈవో ఉషారాణితోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మూడు ఫిర్యాదులు

గండీడ్, అక్టోబర్ 21 : గండీడ్ మండలంలో ప్రజావాణికి మూడు ఫిర్యా దులు వచ్చినట్లు ఎంపీడీవో దేవన్న తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన ఆర్జిలను పరిశీలించి పరిష్కరిం చునున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళ కడుపులో కణతి తొలగింపు

నారాయ ణపేట, అక్టోబర్ 21: పట్ట ణంలోని జనరల్ దవా ఖానలో వైద్యులు ఓ మహిళ కడుపులో నుంచి 3కిలోల కణతిని తొలగించారు. కుంటిమారికి చెందిన రాధిక ఆరు నెలలుగా కడుపు నొప్పితో బాధపడుతుంది. దవాఖానలో పరీక్షలు నిర్వహించుకోగా కడు పులో కణతి ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. సోమవారం ప్రభుత్వ జనరల్ దవాఖానలో వైద్యబృందం అమితకుమారి, సౌజన్య, దీపిక మహి ళ ఆప డ్టేషన్ చేసి కడుపులో ఉన్న కణతి తొలగించారు. రోగి పరిస్థితి నిలకడగా ఉందిన వైద్యులు తెలిపారు.

మహ్మదాబాద్ పీఎస్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

మహ్మదాబాద్, అక్టోబర్ 21 : 100 డయల్‌ను జాగ్రత్తగా వాడుకోవాలని ఎస్పీ జానకి సూచించారు. సోమవారం మహ్మదా బాద్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి, మైనర్లకు బైకులు ఇవ్వడం వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై శేఖర్ డ్డి సిబ్బంది ఉన్నారు.

ప్రతిఒక్కరూ కరాటే నేర్చుకోవాలి

నారాయణపేట, అక్టోబర్ 21: నేటి సమాజంలో ఆత్మరక్షణ కోసం ప్రతిఒక్కరూ కరాటే నేర్చుకోవాలని ఎస్పీ యోగేష్‌గౌతమ్ తెలిపారు. మహ బూబ్‌నగర్‌లో స్కూల్ గేమ్స్ ఫెడ రేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఉమ్మడి పాలమూరు జిల్లాస్థాయి అండర్-14 కరాటే పోటీల్లో పట్టణంలోని సన్ షైన్ స్కూల్ విద్యార్థులు ప్రవంతి, కార్తీక్ సత్తా చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ విద్యార్థులను అభినందించారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

దేవరకద్ర, అక్టోబర్ 21 : మండలంలోని గోపన్‌పల్లికి చెందిన వడ్డే శ్రీనివాసులు ఆదివారం మృతి చెందడంతో మిత్రులు రాజ్‌కుమార్ తదితరులు సోమవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ.20వేల ఆర్థిక సాయం అంద జేశారు. అదేవిధంగా జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అంద జేశారు.

పాఠశాలను తనిఖీ చేసిన ట్రైనీ కలెక్టర్

కృష్ణ, అక్టోబర్ 21 : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల,గురు జల పాఠశాలను సోమవారం ట్రైనీ కలెక్టర్ గరిమనరుల తనిఖీ చేశారు. ముందుకు కృష్ణ పాఠశాల భవన నిర్మాణానికి సంబం ధించిన వివరాలను అడిగి తెలు సుకున్నారు. అదేవిధంగా కృష్ణ ప్రాథమిక పాఠశాలను రైతు వేదికకు మార్చడానికి కలెక్టర్‌కు నివేదిక అంది స్తామని పేర్కొన్నారు.

వైద్య విజ్ఞాన సదస్సు విజయవంతం

నారాయణపేట టౌన్, అక్టోబర్ 21: పట్టణంలోని సాయిబాబా మందిరం ఆవర ణలో గ్రామీణ వైద్య సేవకుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వైద్య విజ్ఞాన సదస్సు విజయవంతమైంది. కార్యక్రమానికి పట్టణానికి చెందిన యశోద కేర్ హాస్పిటల్ వైద్యులు ప్రీతిరెడ్డి, రవీందర్ లఖావత్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లా డారు. కార్యక్రమంలో సంఘం అధ్య క్షుడు నర్సింగరావు, కార్యదర్శి జమీర్‌పాషా, సత్యకుమార్, నారాయణ, మనోహర్‌లాల్, చింతలయ్య, నాగమణి ఉన్నారు.

ధన్వాడలో చోరీ

ధన్వాడ, అక్టోబర్ 21: మండల కేంద్రంలో తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసిన ఘటన చోటుచే సుకున్నట్లు ఎస్సై రమేశ్ తెలిపారు. వివరాలిలా.. సోమవారం మండల కేంద్రంలోని వెంక టొడ్డి ఇంటికి తాళం వేసి బయటికి వెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా.. ఇంటి తాళం తెరిచి ఉండడంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తాళం పగల గొట్టి అందులోని మూడున్నర తులాల బంగారు, రూ.24,500 నగ దము దోచుకెళ్లినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అయోడైజ్డ్ ఉప్పునే వాడాలి

నారాయ ణపేట టౌన్, అక్టోబర్ 21 : ప్రతిఒక్కరూ అయోడైజ్డ్ ఉప్పునే వాడాలని ట్రైనీ కలెక్టర్ గరిమనరుల, డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి అన్నారు. ప్రపంచ, అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నుంచి నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. అయోడిన్ లోపిస్తే గర్భస్రావం, మృత శిశువు జననం, గాయిటర్ వ్యాధి, బుద్ధి మాంద్యం, చదువులో వయస్సుకు తగిన ప్రతిభ చూపించలేక పోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పీవో రాఘవేందర్, డీపీవో భిక్షపతి, మల్లికార్జున్, శివకుమార్, విజయప్రకాశ్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

భూత్పూర్, అక్టోబర్ 21 : పిల్లల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ రబ్బు సూచించారు. సోమవారం పట్టణంలోని పీఎ స్‌లో విద్యార్థులకు అయోడిన్‌తో కలిగే ఉపయోగాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో అయూ బ్‌ఖాన్, ఏఎన్ఎంలు, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

దామరగిద్ద మండలంలో..

దామరగిద్ద, అక్టోబర్ 21 : ప్రభుత్వ దవాఖానలో డాక్టర్ కీర్తిరెడ్డి ఆధ్వర్యంలో అయోడిన్ ఉప్పు లాభాలపై సోమవారం రోగులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్ ైజర్ వెంకటేశ్, ఫార్మసిస్ట్ వెంకట్రామ్‌రెడ్డి, వైద్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ధన్వాడలో విద్యార్థుల ర్యాలీ

ధన్వాడ, అక్టోబర్ 21 : ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిందూజ మాట్లాడుతూ అయోడిన్ లోపంతో గొంతు వాపు వస్తుందని, బుద్ధిమాంద్యత, మరగుజ్జుతనం సరైన పెరు గుదల ఉండదన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది కతలప్ప, అశో క్‌కుమార్, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మరికల్ మండలంలో..

మరికల్, అక్టోబర్ 21: ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం వైద్య సిబ్బంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ హర్షిత వైద్య సిబ్బంది బస్వారాజ్, అరవింద్, సువర్ణ, గీత పాల్గొన్నారు.

జెండాఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న ట్రైనీ కలెక్టర్

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Lavari Dasharath S/o Lavari Kishtappa, age 36 years, Occ: Business, R/o H.No.C-2755 5-121, Ambedkar Nagar, Utkoor Village & Mandal, Narayanpet Dist. **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential open plot bearing No.24A, admeasuring 133.33 Sq.yrds out of Sy.No.390 Situated at Singaram Village, Singaram grama shivar, Narayanpet Dist., which is bounded as under : **East:** 15 Ft. Wide Road, **West:** Plot No.23, **North:** 15" Wide Road **South:** Others Land.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Beebi W/o Abdul Raheman, age 44 years, Occ: Business, R/o H.No. 3-135, Kummariwada, Marikal Mandal, Narayanpet Dist. **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential open plot bearing No.6, admeasuring 186.06 Sq.yrds out of Sy.No.85/P, 86/P, 87/P situated at Marikal Village & Mandal, Narayanpet Dist., Which is Bounded as under: **East:** 33" Road, **West:** Sy.No.88, **North:** Plot No.7, **South:** Plot No.5.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Busireddy Srinivas Reddy S/o Ratang Pandu Reddy, age 55 years, Occ: Business, R/o H.No.1-7/1, Karni Village, Makthal Mandal, Narayanpet Dist., **Applicant / Borrower,** Busireddy Uma Maheshwari @ B. Umadevi W/o Busireddy Srinivas Reddy @ Karni Srinivas Reddy, age 44 Years, Occ: Business, R/o H.No.1-7/1, Karni Village, Makthal Mandal, Narayanpet Dist. **Co-Borrowers/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential open plot bearing No.171, admeasuring 133.33 Sq.yrds out of Sy.No.248, 249, 250, 251 situated at Pallabuzur gram shivar Narayanpet Dist., which is bounded as under : **East:** 15" Wide Road, **West:** Plot No. 272, **North:** Plot No.172, **South:** 15" Wide Road.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

SHRIRAM Finance **వాహనములు అమ్మబడును**

SNo.	VEHICLE ID.	VEHICLE DESCRIPTION	MODEL
1.	TS06EH-1882	JOHN DEERE 5055 E	2014
2.	AP22Y5308	MAHINDRA 475 DI	2011

పై వాహనాలు తేదీ : 22-10-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
Door No. 1-5-107/4/2, 2nd Floor, న్యూటౌన్, మహబూబ్‌నగర్.
V. Megha Reddy 9908136553 | Ziauddin Mohd 9949237303

SHRIRAM Finance **వాహనములు అమ్మబడును**

S.No.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1	AP02TB-0019	EICHER 11.10 FBT	2012
2	TS06EF-8135	MAHINDRA 575 DI	2016

పై వాహనాలు తేదీ : 22-10-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
H.No.1-5-41, 2nd Floor, Opp: Susrutha Peoples Hospital, Newtown, Mahabubnagar - 509001. Telangana. Cell: 9849981330.

SRI BRAMARAMBIKA MALLIKARJUNA SWAMY COLLEGE OF EDUCATION (B.Ed)
(Sponsored & Managed by Osmania Graduates Association & Exhibition Society, Hyd.)
(Affiliated to Palamuru University, Approved by NCTE, Recog. by Govt of T.G)
KALWAKURTHY, NAGARKURNOOL (Dist.) – 509324. Ph:08549-295754
Websites : www.sbmscoe.com

EMPLOYMENT NOTIFICATION

Applications are invited from qualified candidates for the following posts:
(1) **Pedagogy subjects: (a) English - 01 (b) Physical Science - 01**
Qualifications : Master Degree in Concern Subjects with 55% of Marks and 55% makrs in M.Ed. with NET/SLET/Ph.D
(2) **Perspectives in Education : 01**
Qualifications : Master Degree in Social Science with 55% of Marks and 55% marks in M.Ed. with NET/SLET/Ph.D
Note:- *Preference will be given for experienced condidates for all Posts.*
The Eligible Candidates can send their applications forms to the college along with a set of Xerox copies & two passport size photos on or **before 10-11-2024.**
For further details you may contact :-
Dr. Mohammad, Principal 9959939322, 9440007608
Dr. P.RATNAKAR, Hony.Secretary 9393674180

St.Mary's College of Education (B.Ed)
Padmavathi colony,Mahabubnagar.509001,
(Affiliated to Palamuru University)

B.Ed -2024-25 Spot Admissions

The following Candidates allotted by convener **Ed-CET 2024,** who has not Reported in the college till date He/She has to report the college on or before **23-10-2024,** otherwise his/her admission will be treated as cancelled and all the vacancy will be filled with eligible candidates in spot Admissions on **24-10-2024 at 10:00 AM to 5:00 PM** in the college premises.
The **Ed-CET 2024** qualified candidates are informed to attend the spot admissions Counseling with original certificate and fee.

NOT REPORTED CANDIDATES

Sl.No.	Rank	H.T. No.	Name	Methodology	Category	Details of Vacancy
1	1759	2415205078	J DHARANI	BIO-SCIENCE	BC-B	REG_OPEN_OU_GEN
2	6323	2425103184	SANIYA SULTANA	BIO-SCIENCE	BC-E	REG_BCB_OU_GEN
3	7445	2415408003	S ANITHA	BIO-SCIENCE	BC-D	REG_BCD_OU_GEN
4	352	2426801531	GUNDLUR BUSHRA FIRDOUSE	MATHEMATICS	BC-E	REG_OPEN_OU_GEN
5	7449	2425201150	S PREETHI	PHYSICAL SCIENCE	BC-D	REG_BCD_OU_GEN
6	11748	2425105249	LAZAR	SOCIAL SCIENCES	SC	REG_OPEN_OU_GEN

* Left over=14+ Not Reported= 06, Total Vacancies =20.
Note:- Left over vacancy filled on **24-10-2024**
Contact: 9000624135,9966414566.
SECRETARY & CORRESPONDENT

పీఏపీసీఎస్‌లో అక్రమాలపై రైతుల ఆగ్రహం

గండీడ్, అక్టోబర్ 21 : గండీడ్ పీఏసీసీఎస్‌లో జరిగిన అక్రమాలపై వివిధ ప్రతికల్లో కథనాలు వచ్చినా జిల్లా, రాష్ట్ర అధికారులు స్పందిం చ పోవడంతో సోమవారం మరో సారి రైతులు పీఏసీసీఎ స్ చేరు కొని పాలకవర్గాన్ని నిల దీశారు. మూడు నెలల నుంచి రుణమాఫీ అయిన తర్వాత అక్రమాలు వెలుగు చూడడంతో అప్పట్లో నిల దీసిన రైతుల రుణాలను సిబ్బందే చెల్లించినట్లు ఆధారాలు బయట పడడంతో సిబ్బంది సమాధానం చెప్ప లే నీళ్లు నమిలారు. సిబ్బందిని లోపల పెట్టి కార్యాలయం మూయడానికి రైతులు ప్రయత్నించారు. పీఏసీసీఎస్ సిబ్బంది అక్రమాలతో ఉమ్మడి మండలంలో అనేక మంది రైతులు తీవ్రంగా నష్ట పోవడంమే కాకుండా రుణమాఫీ రాకుండా తీవ్రంగా నష్ట పోయారని ఆరో పించారు. జిల్లా స్థాయి అధికారులైన స్పందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మహబూ బ్‌నగర్ విద్యావి భాగం, అక్టోబర్ 21 : మహ బూబ్‌నగర్ జిల్లాలోని మైనారిటీ గురుకుల విద్యాలయాల్లో (పా ఠాల-క ళాశాల) ఖాళీగా ఉన్న టీజీటీ-ఉర్దూ (మహిళ), పీజీటీ-మ్యాథ్స్(మ హిళ), పీజీటీ-బయోలా జీ(మ హిళ), జేఎల్-తెలుగు (జనరల్) పోస్టులను ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి శంకరాచారి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఆయా సబ్జెక్టులలో డిగ్రీ, పీజీ, బీఎడ్ పూర్తి చేసి ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 24వ తేదీలోగా దర ఖాస్తుచేసుకోవాలన్నారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇంట ర్వ్యూలు నిర్వహించి పోస్టులు భర్తీ చేస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ 8341147930, 7674941907 సంప్రదించాలన్నారు.

పత్తి కొనుగోళ్లు కేంద్రం ప్రారంభించాలి

ధన్వాడ, అక్టోబర్ 21 : జిల్లాలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని గుమ్మక్ష మాజీ ఎంపీటీసీ శ్రీనివా సులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ పత్తిని ప్రైవేట్ మిల్లుకు తరలి స్తుడడంతో రైతులు నష్ట పోతున్నారన్నారు. దళారులు పత్తి కొనుగోలు చేయడంతో రైతులకు తక్కువ ధర ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ స్పందించి ప్రభుత్వం సీసీఐ నుంచి పత్తి కొను గోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

మాగనూరు, అక్టోబర్ 21 : ఆరు నెలలుగా పెండిం గ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని గ్రామ పంచాయతీ కార్మికులు కోరారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లా యీస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం, జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, నర్సింహ, అశోక్, ఆశప్ప, అంజప్ప, భీమప్ప, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

మాలల ఐక్యత చా